# నేడు ప్రధాని నరేంద్రమోదీ రాక

**-హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్**



మేడ్చల్ జిల్లా హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాక సందర్భంగ హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ఏర్పాట్లను సందర్శించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పలువురు అధికారులు, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 7, ప్రభాతవార్త**

భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ శనివారం ఉదయం వరంగల్ జిల్లా పర్యటన నేపథ్యంలో మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో విచ్చేస్తున్నందున మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ప్రధాని నరేంద్రమోదీ రాక సందర్భంగ జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అయితే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయటానికి హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని ఇక్కడి వరంగల్ జిల్లాకు వెళ్తున్నందున హకీంపేట్ విమానశ్రయంలో ప్రధాని రాక సందర్భంగ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రధాన మంత్రికి సంబంధించి ప్రోటోకాల్‌ను అనుసరించి అన్ని శాఖల అఇకారులు సమన్వయంతో ప్రధాని రాక సందర్భంగ అప్రమత్తంగ ఉండాలన్నారు. ప్రధానమంత్రి హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు వరంగల్ జిల్లాకు వెళ్లటానికి విచ్చేస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం జాగ్రత్తగ అప్రమత్తంగ ఉండి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ అమోయ్‌కుమార్ ఆదేశించారు. హకీంపేట్ ఎయిర్‌పోర్టును కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, ఆర్డీఓ మల్లయ్య, ఆర్‌అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తి,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు వెల్లడి

**-మేడ్చల్ జిల్లాలో 86.55శాతం ఉత్తీర్ణత**

**-మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 7, ప్రభాతవార్త**

పదవతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో మేడ్చల్ జిల్లాలో 86.55శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు మేడ్చల్ జిల్లా డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు. శుక్రవారం పదవతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో జరిగిన పదవతరగతి పరీక్షలకు 4,105మంది విద్యార్థులు హాజరయ్యారు. బాలికలు 1602మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో బాలికలు 1419మంది ఉత్తీర్ణులైనట్లు (88.58శాతం) వివరించారు. బాలురు పరీక్షలకు 2,503మంది హాజరు కాగా వీరిలో 2,134మంది బాలురు ఉత్తీర్ణులైనట్లు (85.26శాతం) వివరించారు. ఇక ఉత్తీర్ణతలోనూ బాలుర కన్నా బాలికల ఉత్తీర్ణత అధికంగ ఉన్నట్లు వివరించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# దుద్యాల్ గ్రామసర్పంచ్ విధుల నుంచి తొలగింపు

**-జిల్లా పంచాయతీ అధికారి విచారణ**

**-నిధుల దుర్వినియోగంతో విధుల నుండి తొలగింపు**

**బొంరాస్‌పేట్,జూలై7,ప్రభాతవార్త ః**

వికారాబాద్ జిల్లా నూతన మండలం దుద్యాల్ గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలపై జిల్లా పంచాయతీ అధికారి ఫిబ్రవరి 17న విచారణ నిర్వహించడం జరిగింది.ఈ విచారణలో సర్పంచ్,వార్డుసభ్యులు,పంచాయతీ కార్యదర్శి సమక్షంలో గ్రామపంచయతీలో రికార్డులను పరిశీలించడం జరిగింది.పరిశీలన అనంతరం సర్పంచ్‌కు షోకాజు నోటీస్‌లను ఇవ్వడం జరిగిందని ఖర్చులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించకపోవడంతో జిల్లా కలెక్టర్ సర్పంచ్ ఖాజ,పంచాయతీ కార్యదర్శి జైపాల్‌ను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఎంపిడిఓ పాండు నాయక్ తెలిపారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**-రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్**



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వికారాబాద్ కలెక్టర్ నారాయణ రెడ్డి



విడియో సమావేశంలో పాల్గొన్న రంగారెడ్డి కలెక్టర్ హరీష్ ,వివిధ శాఖల అధికారులు



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మేడ్చల్ కలెక్టర్ అమోయ్ కుమార్,అదనపు కలెక్టరు


**వికారాబాద్,మేడ్చల్ ,రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**

ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్లు,రెవెన్యూ అధికారులు,తహసీల్దార్లతో హైదరాబాద్ నుండి వీడియో సమావేశం నిర్వహించి జీవో 58,59,76,118 కింద భూక్రమబద్ధీకరణ,ధరణి పెండింగ్ దరఖాస్తులు,ధరణిలో నూతన ఆప్షన్‌పై సమీక్షించారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ....జీవో 59 కింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 దరఖాస్తుదారులు ఇప్పటివరకు చెల్లింపులు ప్రారంభించలేదని,వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపుచేసేలా చూడాలని సూచించారు.జీఓ 59 కింద లక్ష లోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూక్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికి అలసత్వం వహించడం సరికాదని,లబ్ధిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు.జీవో 58 కింద గతంలో 20 వేల 688 మంది లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని,వాటిలో 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉందని దీనిని 2 రోజుల్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత కలెక్టర్‌లకు సూచించారు.జీవో 58 కింద,1,20,37 జీవో 59 కింద 57,661 జీఓ 76 కింద 11,810 దరఖాస్తులు వచ్చాయని వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు.జీవో 118 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు 15 రోజుల పూర్తి చేయాలని అన్నారు.ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్లకు ఆయన సూచించారు.భూ సమస్యల పరిష్కారం కోసం ధరణిలో కొత్తగా ఐదు మాడ్యుయేషన్లను అందుబాటులోకి తెచ్చామని ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో చేరిన నకిలీ సర్వే నెంబర్లు,డబుల్ సర్వే నెంబర్లు పరిష్కరించేందుకు మాడ్యుల్ తహసీల్దార్ లాగిన్‌లో జత చేశామని ,కంపెనీలకు మంజూరు చేసి పట్టాదారు పాసుపుస్తకాలలో తప్పులుంటే సవరించే అధికారాన్ని కలెక్టర్ లాగిన్‌లో అందించామని ,ఆధార్ సిడింగ్ సమయంలో పొరపాటు వల్ల ఒకరి భూమి మరో వ్యకినతకి అనుసంధానమైందని దీని నివారణకు తహసీల్దార్ లాగిన్‌లో అవకాశం కల్పించామని తెలిపారు. ఆర్ఎస్ఆర్ ప్యూరిఫికేషన్ కోసం ముందస్తుగా 5 ఎకరాలపై ఉన్న 12,546 కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మిస్సింగ్ సర్వే నెంబర్లు,విస్తీర్ణ సవరణ దరఖాస్తులలో ఆర్.ఎస్.ఆర్ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న సర్వేనెంబర్‌లు పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ ,రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్,లింగ్యా నాయక్,సెక్షన్ సూపరింటెండెంట్ హరిత,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

**ఘట్‌కేసర్, జూలై 7, ప్రభాతవార్త:**

అభివృద్ధి విషయంలో పాలకవర్గం కలిసి పనిచేయాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో శు క్రవారం ఆయన రూ.65.50 లక్షల ప్రత్యేక నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మున్సిపల్ 4వ వార్డులోని మైసమ్మగుట్టకాలనీ వద్ద డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం కోసం రూ.30.50 లక్షలతో నిర్మించిన నీటి సంపును మంత్రి ప్రారంభించి నీటిని విడుదలకు బోరు ఆన్ చేశారు. మైసమ్మగుట్ట కాలనీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డుకు, జాతీయరహదారి పక్కన ఉన్న క్రైస్తవుల స్మశాన వాటిక చుట్టూ మున్సిపల్ నిధులు రూ.12 లక్షలతో చేపట్టనున్న ప్రహారిగోడ నిర్మాణ పనులకు మంత్రి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. 11వ వార్డులోని అంబేద్కర్ నగర్ పోచమ్మ దేవాలయం దగ్గర రూ.10 లక్షలతో సీసీ రోడ్డుకు, 13వ వార్డులోని బుగ్గానగర్‌లో సెయింట్ అంథోనీస్ స్కూల్ వద్ద రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, 14వ వార్డులో మున్సిపల్ నిధులు రూ.9 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపనలు గావించారు.



ఘట్‌కేసర్ మైసమ్మగుట్ట 2బిహెచ్‌కె కాలనీలో నీటిసంపును ప్రారంభిస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

ఈసందర్భంగా ఆయా వార్డులో కౌన్సిలర్లు మంత్రిని శాలువాలతో సన్మానించి ఎస్‌డిఎఫ్ (ఆర్‌అండ్‌బి) నిధులు సీసీ రోడ్లకు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, కమీషనర్ పి.వేమ నరెడ్డి, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు బండారి అంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, షేక్ జహంగీర్, బండారి వసంత, బేతాల నర్సింగ్ రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు బొట్టు అరుణ, ఎస్.కె.శౌకత్ మియా, కీసరగుట్ట డైరక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల్లారా కళ్లు తెరవండి

**-నిద్రావస్తలో కుల్కచర్ల విద్యుత్ అధికారులు**

**-కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు**

**-బిక్కు బిక్కు మంటున్న పీరంపల్లి ప్రజానీకం**

**కుల్కచర్ల జులై07,ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల వ్యాప్తంగా విద్యుత్ అధికారులు ప్రజల పాలిట శాపంగా మారారు.కేవలం బిల్లులు వసూలు చేయటానికి తప్పప్రజల అవసరాలు తీర్చడంలో వెనకడుగు వేస్తున్నారు.ప్రజలు,రైతులు పలు సమస్యలపై కుల్కచర్ల విద్యుత్ కార్యాలయానికి వెలితే ఆపరేటర్లు తప్ప ఎవరూ కనపడరని ఎఇ అసలు ఫోనుకు కూడా దొరకరని ఎప్పుడో ఒకసారి కనబడి పనులు ఉన్నాయి నిదానంగా చేస్తామని సమాదానం తప్ప సమస్య తీర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.మండల పరిదిలోని పీరంపల్లి గ్రామంలో జనావాసాల మద్య ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి ఇతర ప్రదేశానికి తరలించాలని పలుమార్లు వినతి పత్రాలు సమర్పించామని కొద్ది నెలల క్రితం జిల్లా కలెక్టర్ పీరంపల్లి గ్రామాన్ని సందర్శించినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ విషయం వివరించినపుడు ఆయన తక్షణం స్వందించి ఇక్కడి నుండి తొలగించాలని స్తానిక అధికారులకు,విద్యుత్ అధికారులకు సూచించారని అయినా ఆయన ఆదేశాలను సైతం భేఖాతరు చేస్తూ వచ్చారని ఇది ముమ్మాటికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమేనని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పుడు వర్షాకాలం కావున ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశాలు ఉన్నాయని నిత్యం పశువులు,చిన్న పిల్లలు ఆ దారిగుండా వెళతారని ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ని త్యం ఆందోళన చెందుతున్నామని విద్యుత్ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెర చి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి ఇతర చోట నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

# జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న ఆపరేషన్ ముస్కాన్

**-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లా పరిధిలో తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్పించడం అనాధలకు పునరావాసం కల్పించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందని జిల్లా ఎస్పి కోటిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా తప్పిపోయిన చిన్నారుల వివరాలను సేకరించి వారి ఫోటోలు కలిగిన ఆల్బమ్‌ను రూపొందిస్తారు.ఈ వివరాలతో ప్రత్యేక టీమ్‌లు జిల్లా పరిధిలో అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లు బస్టాండ్‌లను,జనసామర్థ్యం కలిగిన జంక్షన్లు ,చౌరస్తాలు ,నిర్మాణ స్థలాలు, హోటళ్లు,బ్రిడ్జిలు,తనిఖీ చేయడం జరుగుతుందని వెట్టి చాకిరిలో ఉన్న బాలబాలికల విముక్తి కోసం కూడా ఈ ప్రత్యేక టీమ్‌లు పని చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.హాయిగా బడిలో చదువుకోవాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేసే పిల్లల అక్రమ రవాణా మరియు బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి పోలీస్ శాఖ తరపున ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.ప్రతి సంవత్సరం ఎన్నోదాడులు నిర్వహించి ఎంతో మంది పిల్లలను రక్షించామని ఎన్నో కేసులు నమోదు చేశామని ఎస్పి తెలిపారు.పిల్లల అక్రమ రవాణా మరియు బాల కార్మికులుగా పిల్లలను నియమించుకుని వారి చేత పని చేయించుకునే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని తనిఖీల సందర్భంగా గుర్తించిన పిల్లల ఫోటోలతో కూడిన సమాచారాన్ని చైల్డ్ ట్రాక్ పోర్టల్‌లో అప్లోడ్ చేయడం జరుగుతందని పేర్కొన్నారు.ఆపరేషన్ ముస్తాన్‌లో ఇప్పటి వరకు 19 మంది పిల్లలను కాపాడటం జరిగిందని అందులో 15 మంది బాలలు 4 గురు బాలికలు ఉన్నారని వారి తల్లిదండ్రులకు అప్పగిస్తామని ,సరైన చిరునామా దొరకని పిల్లలను షెల్టర్ హోంలలో ఉంచుతామని దొరికిన పిల్లల్లో ఎవరైనా వ్యసనాలకు గురైతే వారిని డి అడిక్షన్ కేంద్రాలకు పంపి చికిత్స అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం సందర్భంగా హోటళ్లు,రెస్టారెంట్లు, దాబాలలో బాల కార్మికులు దొరికినట్లైతే ఆయా యజమానులపై బాల కార్మిక నిషేద చట్టం,వెట్టిచాకిరి నిరోధక చట్టం తదితర చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.తమ పరిసరాల్లో పని ప్రదేశాల్లో బాల కార్మికులు గాని పిల్లల అక్రమ రవాణా గురించి సమాచారం తెలిస్తే తక్షణమే 100 డైల్ ద్వారా పోలీస్ వారికి తెలియజేయాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇదివరకు నేరస్తులు మరియు తప్పిపోయిన పిల్లల ఆచూకి తెలుసుకునేందుకు ఉపయోగపడే దర్పన్ మొబైల్ అప్లికేషన్ గురించి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## జీవన ఎరువుల వినియోగంతో పంటకు మేలు: డీఏఓ

**ఘట్‌కేసర్, జూలై 7, ప్రభాతవార్త:**



వెంకటాపూర్‌లో జీవన ఎరువులపై జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా వ్యవసాయాధికారిణి మేరిరేఖ

జీవన ఎరువుల వినియోగంతో రైతులకు ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు పొందుతారని మేడ్చల్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి మేరిరేఖ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంక టాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జీవన ఎరువుల వాడకంపై క్షేత్రస్థాయి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈఅవగాహన కార్యక్రమానికి డిఏఓ మేరిరేఖ హజరై రైతులకు ఎరువుల వినియోగంపై వివరించారు. మండలంలో బాస్వరం మూలకం అధిక స్థాయిలో నేలలో నిరుపయోగంగా మొక్కకు అందుబాటులో లేనివిధంగా ఉండటం వల్ల బాస్వరం కరిగించే జీవన ఎరువులను వాడటం వల్ల కల్గే లాభాలు, వాటి తయారీపై అవగాహన కల్పించారు. జీవ ఎరువుతో భూసార పరిస్థితి మెరుగుపడుతుందని, నేలలో ఉన్న చవుడును తగ్గిస్తుందని, సూక్ష్మ పోషకాలను మొక్కకు అందిస్తుందని పంటలను చీడపీడల బారి నుంచి రక్షిస్తుందన్నారు. జీవన సేంద్రీయ ఎరువులను గ్రామరైతులందరికి పంపిణీ చేసి శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా డీఏఓ మేరిరేఖ వెంకటాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని 100 శాతం రైతులకు అందించి బాస్వరం కల్గించేలా శ్రద్ద వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమలో మండల వ్యవసాయాధికారి ఎంఎ.బాసిత్, సర్పంచ్ నిరుడి గీతా శ్రీనివాస్, మండల రైతుబంధు సమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, ఎంపిటిసి నిరుడి రామారావు, గ్రామ ఆర్‌బిఎస్ సమన్వయకర్త పసుమాల బాల్‌రాజ్, ఆర్‌బిఎస్ మండల సభ్యులు దేశం బాల్‌రాజ్‌గౌడ్, ఏఈఓ జగదీష్, వార్డుసభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కీసరలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**కీసర,జులై7,ప్రభాతవార్తః**

మండల కేంద్రమైన కీసరలో ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది.సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం కీసర సినిమా థియేటర్ ఎదురుగా ఉన్న రామలింగేశ్వర కాలనీలో ఇళ్ల మద్య నిలిపి ఉన్న ఆటో ట్రాలీ నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు వెళ్లి చూడగా మృతదేహం కనిపించింది.పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ వెంకటేష్ సిబ్బందితో వచ్చి ఆటో ముందు సీట్లో ఇరుక్కు పోయిన వ్యక్తి మృతదేహం కనిపించిగా అతి కష్టం మీద బయటకు తీశారు.మృతుడు పిట్టల నర్సింగ్‌రావు (45) గత రెండు నెలల కింద జవహర్‌నగర్ బాలాజీనగర్ నుండి బ్రతుకు దెరువు కొరకు కీసరకు వచ్చాడు.మృతునికి భార్య,,ముగ్గురు పిల్లలు ఉన్నారు.మృతుడు ఆటో ట్రాలీలో కూరగాయలు పండ్లు తెచ్చి విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నాడు.గత నాలుగు రోజుల క్రితం ఇంట్లో గొడవపడి ఆటో తీసుకుని వెళ్లి తిరిగి రాలేదు.మృతుడు మద్యం మత్తులో మందు సీట్లో కూర్చొని బోర్లాపడి అందులో ఇరుక్కుపోయి ఊపిరి ఆడక మృతి చెంది ఉంటాడా లేక ఇంట్లో గొడవపడి ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా గ్రామదేవత బోనాలు ఉత్సవాలు



గ్రామదేవతకు బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

**కొడంగల్,జూలై 7ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలోని సన్‌సిటి కాలనీలో వెలసిన గ్రామదేవత గాలిపోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు.అషాడ మాసంను పురస్కకరించుకొని శుక్రవారం కాలనీవాసులు జనార్దన్‌రెడ్డి,గోపాల్,దశరత్,మోహన్‌బాబు తదితరులు అమ్మవారికి అభిషేక పూజలు నిర్వహించారు.అనంతరం కాలనీకి చెందిన మహిళలు తలపై బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలతో మొక్కులు తీర్చుకున్నారు.వర్షాలు సమృద్ధిగా కురుస్తు పంటలు బాగా పండి పిల్లా పాపలతో చల్లంగా ఉండేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు బొడ్డెమ్మల ఆటాపాటలతో హోరెత్తించారు.

## భక్తిశ్రద్ధల మధ్య విష్ణుసహస్ర నామ వేడుకలు

**ఆమనగల్లు, జూలై07, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కన్యకపరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం రోజున లలితా సహస్త్ర నామ హోమం కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధల మధ్య జరుపుకున్నారు. సహస్ర నామ హోమం పురస్కరించుకుని ఆలయంలో వివిధ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త పర్యవేక్షణలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సహస్త్ర నామ హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు దంపతులు హోమంలో పాల్గొన్నారు. ఉదయం అమ్మవారికి అభిషేకంతో వేడుకలు ప్రారంభం కాగా, అనంతరం గోమాత పూజ, ప్రత్యేక పూజలు, గోత్రనామాలు, సహస్రనామ హోమం, సామూహిక కుంకుమార్చన, తీర్థ ప్రసాదాలు కార్యక్రమాలు చేపట్టారు. కుంకుమార్చన కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సహస్రనామ హోమ వేడుకలను విజయవంతం అయినందుకు అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త హర్షం వ్యక్తం చేశారు.



. ఆమనగల్లు పట్టణంలో శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు

## రెండవ రోజు కొనసాగిన పంచాయతీ కార్మికుల సమ్మె



సమె మ్మకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

**యాచారం, జూలై 7 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. అంజయ్య సమ్మె శిబిరానికి చేరుకుని గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని వేతనాలను పెంచాలని కోరారు. సమ్మెతో గ్రామాల్లో పనులు స్తంభించిపోయాయి. గ్రామపంచాయితీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు చేయాలని, మల్టీపర్పస్ వర క్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు నరేందర్, రవి, రాము, కృష్ణ, శరణం, లాలయ్య, బాలు, అంజయ్య, జగన్, పరమేష్, లింగం, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**శిక్షణతో ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : మంత్రి**

**ఘట్‌కేసర్, జూలై 7, ప్రభాతవార్త:** ఉచిత కుట్టుశిక్షణ పొంది ఉపాధి కల్పించుకోవడం అభినందనీయమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 4వ వార్డులోని మైసమ్మగుట్ట కాలనీలో కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంత్రి చేతుల మీదుగా కుట్టుమిషన్లను అందజేశారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) ఆధ్వర్యంలో 30 మంది మహిళలకు 3 నెలల పాటు ఉచితంగా కుట్టుశిక్షణ ఇచ్చారు. ఈమేరకు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మిషన్లు అందజేసి మంత్రి మాట్లాడుతూ మహిళలు శిక్షణ, ఉపాధి కార్యక్రమాలను వినియోగించుకోవడం ద్వారా తమ కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, ఎన్ఏసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**తలకొండపల్లి జూలై7,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన శిరీషకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 19 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి చేతలు మీదుగా అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్సీ స్వగృహంలో మంజూరైన చెక్కును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... .సిఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఎంతో వీలు కలగుతుందన్నారు. ప్రమాదాలకు గురై చేతిలో డబ్బులు లేని నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపశమనం ఇస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జ్యోతయ్య,మోహన్ రెడ్డి,హరి మోహన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## రైతుల డబ్బులను హోల్డ్‌లో పెట్టవద్దు


బ్యాంక్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**తలకొండపల్లి జూలై7,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ఇస్తున్న రైతు బంధు డబ్బులను బ్యాంక్ రుణాలు ఉన్న రైతుల అకౌంట్‌లు హోల్డ్‌లో పెట్టకుండా పెట్టుబడికి అవసరమైన డబ్బులు ఇవ్వాలని బ్యాంక్ వారిని బిఆర్ఎస్ నాయకులు కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,జడ్పి కోఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,ఎట రాజు,దస్తగిరి,వెంకటయ్య,పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే తలమాణికం

**-చాకలిధనిగుట్ట సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్**


చాకలిధనిగుట్ట తండా నూతన గ్రామపంచాయతీ నిర్మాణ భవనానికి స్లాబ్ పూజలు చేస్తున్న సర్పంచ్,తదితరులు

**నందిగామ జూలై7,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి- సంక్షేమ పథకాలు దేశానికే తలమాణికమని చాకలిధని గుట్ట తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ అన్నారు. శుక్రవారం నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండాలో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్లాబ్ వేశారు. ఈ కార్యక్రమం పూజలనంతరం సర్పంచ్ మాట్లాడుతూ...మారుమూల గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. మా తండాలో మా రాజ్యం నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు సహకరిస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిపి ఎం.ప్రియాకలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం ధనిక,పేద తేడా లేకుండా అందరికి పెన్షన్లు ,కళ్యాణ లక్ష్మి,షాదిముబారాక్ ,రైతు బంధు,రైతుబీమా,రైతులకు ఉచిత విద్యుత్ లాంటివి అందిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలకు అన్నివిధాలుగా అండగా ఉంటూ ముందుకు నడిపిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జెట్టావత్ శ్రీను నాయక్,గణేష్,షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విస్లావత్ గోపాల్,బిఆర్ఎస్ నాయకులు పాత్లవత్ కిషన్ ,జెట్టావత్ ఆనంద్ నాయక్,తుల్సా ,తులసిరాం,దేవ్‌సింగ్,విజయ్ నాయక్,హారి ,మెఘావత్ రవి,సురేందర్ నాయక్,యాసిన్, భరత్,వసంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలి

**-టిఎస్ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్**


చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న టిఎస్ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్

**చేవెళ్ల, జూలై 7, ప్రభాతవార్త**
విద్యార్థులు ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలని టిఎస్ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ సూచించారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా టిఎస్ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ సమాజంలో మార్పులు తీసుకు వచ్చే ఘనత విదార్థులు ఉందని, సామాజిక స్పృహను ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలన్నారు. కళాశాల ప్రాంగణంలో ఖాళీ స్థలంలో ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలను పెంచాలన్నారు. మొక్కలు పెట్టడంతో పాటు వాటిని సంరక్షించాలన్నారు. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ముందు, వ్యవసాయ పోలంలో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్‌ఓ రాష్ట్ర కార్యదర్శి అనిల్ యాదవ్, ప్రిన్సిపాల్ మహేష్, శివక్రిష్ణా, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

### ఉప సర్పంచ్ అజీజ్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**తలకొండపల్లి జూలై7,ప్రభాతవార్త :** మాదిగ జాతిపైన అనుచిత్య వ్యాఖ్యలు చేసిన ఉప సర్పంచ్ అజీజ్‌పైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి యాక్ట్ నమోదు చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంగా ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తలకొండపల్లి పరిధిలోని వెల్జాల్ గ్రామ ఉప సర్పంచ్ అజీజ్ మాదిగలను కించ పరిచే విధంగా మాట్లాడడంతో ఆయనపైన ఎస్టీ,ఎస్సీ అట్రాసిటి యాక్ట్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమార్పిఎస్ కో కన్వీనర్లు కృష్ణ,తుడుం కిరన్,ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కిరన్ పూలే ,ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్,ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు, ఎమార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి అనిల్,వదే రాజు,ఎమ్మార్పిఎస్ ,ఎంఎస్ఎఫ్ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్, విజయ్, నాయకులు గణేష్,శ్రీశైలం,చెన్నకేశవులు, భాస్కర్, రమేష్, రాజు, మహేష్,శేఖర్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

### సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యం

శామిర్‌పేట జూలై7,ప్రభాతవార్త : సంపూర్ణంగా ఎఐతో శక్తివంతమై_న మొట్టమొదటి ఎనర్జీ డ్రింక్‌ను హెల్ ఎనర్జీ అభివృద్ధి చేసింది. డిజైన్ రెసిపి,రుచి,ఖచ్చితమైన రుచి విశ్లేషణ,ఊహాత్మకమైన మేదస్సు భద్రతా చర్యలు మార్కెటింగ్ అంశాలు,ఇలా ప్రతి అంశాన్ని అధునాతనమైన ఎఐ వ్యవస్థలు నైపుణ్యంతో రూపొందించాయి. వరల్డ్ వైడ్ వెబ్‌లో అందుబాటులో ఉన్న విస్తృత పరిమాణంలోని సమాచారం విజ్ఞనం ఎఐ ద్వారా వినియోగం అవుతుంది. అదనంగా సమగ్రమైన పరిజ్ఞానాన్ని కలిగి ఉంటుంది,అలాగే వాటిలోని పదా ర్థాలు అమ్మకాల ఫలితాలు,ఆరోగ్య పరిశోధన పిఫార్సులు మరియు వినియోగదారుల అభిప్రాయాలను కలిగి ఉంటుంది. మరింతంగా ఆస్వాదించే పానీయాన్ని సృష్టించే లక్ష్యానికి కూడా ప్రాధాన్యతనిచ్చింది.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


తలకొండపల్లి మండలంలో సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు


మండల కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి జూలై7,ప్రభాతవార్త :** చట్ట ప్రకారం శాంతియుతంగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులపైన అధికారుల వేధింపులు ఆపాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావంగా ఆయన హాజరై మాట్లాడుతూ....దాదాపు 20 ఏళ్లకు పైబడి తమ కుటుంబ శ్రేయస్సు కంటే గ్రామ పరిశుభ్రత ప్రధానంగా పనిచేస్తూ చాలీచాలని జీతాలతో జీవన కొనసాగిస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తక్షణమే పర్మినెంట్ చేయాలని వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి కురువయ్య,రైతు సంఘం జిల్లా నాయకులు కానుగుల వెంకటయ్య,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పిప్పళ్ల శివశంకర్,గొర్ల కాపరుల సంఘం జిల్లా నాయకులు పెంటయ్య,మరియు పోచయ్య, జంగయ్య,గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షురాలు యాదమ్మ,కో కన్వీనర్ రవనీల,మండల కమిటీ సభ్యులు పాండు,రామచంద్రి,సిద్ధు అలివేల జంగమ్మ,లక్ష్మీదేవి,సుగుణమ్మ,తదితరులు పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో...**

**కందుకూరు, జులై 7, ప్రభాతవార్త:** డిమాండ్ సాధనకు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె ప్రారంభించి రెండు రోజులు కావస్తుండగా మద్యాహ్న బోజన కార్మికులు మండల అభివృద్ధి అధికారిని కలిసి సమ్మె నోటీసు అందిం చారు. ఈ సందర్బంగా మండల సిఐటియు నాయకులు బుట్టి బాలరాజ్ మాట్లాడుతూ... కార్మికుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాలలో రాత్రి పగలు అన్నతేడా లేకుండా ప్రజారోగ్యమే పరమావదిగా పనిచేసే కార్మికులది అడుక్కుతినే బ్రతుకు అయ్యిందని బలరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. నగ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికుల, కారోబార్లు, చెత్తబంది డ్రైవర్లు, వాటర్‌మెన్‌ల ఇతర రకాల కార్మికుల డిమాండ్‌లు ఉద్యోగ భద్రత కల్పించాలని చదువుకున్న వారికి జూనియర్ పంచాయతీ కార్మికులుగా ప్రమోషన్ ఇవ్వాలని, అరోగ్య భీమా, పిఎఫ్ వంటిసౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగులతోసమాన వేతనంతోపాటు ఆయా డిమాండ్‌లను వెంటనే అమలు పర్చెలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వం పాఠశాలలో పనిచేస్తు న్న మద్యాహ్న బోజనకార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని కమీషన్ పెంచాలని, వంటగ్యాస్ పూర్తిస్తాయిలో సరఫరా చేయాలని ప్రైవేటు సంస్థలకు మద్యాహ్న బోజన అందజేసే విదంగా ఇవ్వాలని చూస్తున్న అలోచనను విరమించాలని వారు డిమాండ్ చేస్తు ఈ సమస్యలను పరిష్కారం కోసం తగిన గడువు ఇస్తు పరిష్కారం చూపకుంటే సమ్మె చేస్తామని మండలాధికారులకు కార్యాచరణతోకూడిన నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, బాలరాజ్‌గౌడ్ యాదయ్య, అయా గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం


ఎమ్మార్పీఎస్ చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పుట్టిన రోజు వేడుక


తలకొండపల్లి మండలంలో ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ వేడుకల దృశ్యం

**శంకర్‌పల్లి మండలంలో...**

**శంకర్‌పల్లి, జూలై 07 ప్రభాతవార్త:** సమానత్వం, సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యమని ఎమ్మార్పీఎస్ చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రవీణ్‌కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఆవిర్భావ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పుట్టిన రోజు వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రవీణ్‌కుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ సాధన కోసం మరింత ధృఢ సంకల్పంతో పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ శంకర్‌పల్లి మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్, నాయకులు శ్రీనివాస్, లక్ష్మయ్య, నర్సింలు, శంకర్, ఎమ్మెస్ఎఫ్ నాయకులు వంశీ, మనోజ్, శ్రీకాంత్, శీను, ప్రవీణ్, హన్మంత్, శివ, సతీష్, రాజు, అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి జూలై7,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎమార్పిఎస్ ,ఎంఎస్ఎఫ్ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగుర వేసి మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కిరణ్ పూలె,ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ,ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు నారాయణ కుమార్, నర్సింహ, శంకర్, గణేష్,యాదయ్య,ప్రహ్లాద్,రాజు,ఎంఎస్ఎఫ్ నాయకులు మహేష్,రాజు ,వంశీ, అనిల్,శివ,ప్రవీణ్,వినోద్,ప్రకాష్,కుమార్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిట్ కళాశాల మంజూరుపై హర్షం

**ఆమనగల్లు, జూలై07, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయడం పట్ల విద్యార్థులు, ప్రజాసంఘాలు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు శుక్రవారం సంబురాలు జరుపుకున్నారు. కళాశాల మంజూరుకు స్థానిక ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ చేసిన కృషిని అభినందిస్తూ విద్యార్థులతో కలిసి జడ్పీటీసీ అనురాధపత్యానాయక్ ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటంతోపాటు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చిత్రపటాలను ఏర్పాటు చేసుకుని క్షీరాభిషేకం చేసి కృతజతలు వ్యక్తం చేశారు. ఈసంధర్బంగా జడ్పీటీసీ అనురాధపత్యానాయక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఆమనగల్లు అభివృద్ధిని కాంక్షిస్తుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుతో పేద విద్యార్థులకు ఎంతో చేయూత అందుతుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించడానికి మార్గం సులువవుతుందని జడ్పీటీసీ అనురాధపత్యానాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోవు రోజులలో ఢిగ్రీ కళాశాల సైతం రానున్నదని, ఆమనగల్లు విద్యాహబ్‌గా మార్చేందుకు ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నాడని అనురాధపత్యానాయక్ కొనియాడారు. పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి కేసిఆర్, విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లకు జడ్పీటీసీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటీసీ దోనాదుల కుమార్, సరితపంతు నాయక్, సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, నాయకులు సయ్యద్ ఖలీల్, టి. రామకృష్ణ, ఉప్పల రాములు, సురమళ్ళ సుభాష్, రమేశ్‌నాయక్, రూపం వెంకట్‌రెడ్డి, వంకేశ్వరం భీమయ్య, వస్పుల సాయిలు, విఠాయిపల్లి రమేశ్, వడ్డె వెంకటేశ్, ఎనుముల రమేశ్, రమేశ్‌నాయక్, వడ్డెమోని శివకుమార్, జంతుక అల్లాజీ, జంతుక కిరణ్, మద్దూరి ఆనంద్, రంజిత్, కంబాలపల్లి అల్లాజీ, సుమన్‌నాయక్, పర్వతాలు, శ్రీనునాయక్, మహేశ్, పురుషోత్తం, దేవేందర్, లండం గిరి కాలే విక్రమ్, అఫ్రోజ్, హేమ్లనాయక్, కొప్పు విజేందర్ తదితరులు ఉన్నారు.


ఆమనగల్లులో సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జడ్పీటీసీ అనురాధపత్యానాయక్

## పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలను టిడిపి మర్చిపోదు

**- టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్**

**మొయినాబాద్, జూలై 7 ప్రభాతవార్త:**
పార్టీ కోసం శ్రమించి పని చేసిన వారి కష్టం వృధాగా పోదని, వారిని పార్టీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. కార్యకర్తలను మర్చిపోకుండా వారి కష్టాన్ని గుర్తించి విలువనిచ్చేది టిడిపి మాత్రమేనని అన్నారు. నగరంలోని తన కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గం టిడిపి కో ఆర్డినేటర్‌గా కొమ్మిడి వెంకట్‌రెడ్డిని నియమిస్తూ ఈ మేరకు నియామక పత్రాన్ని ఆయనకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు.

**పార్టీకి పూర్వవైభం తెస్తా**

చేవెళ్ల శాసనసభ నియోజకవర్గం కో ఆర్డినేటర్‌గా తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నిలబెట్టుకుంటానని కో ఆర్డినేటర్‌గా నియమితులైన కొమ్మిడి వెంకట్‌రెడ్డి అన్నారు. కో ఆర్డినేటర్‌గా నియమించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం టిడిపి అధ్యక్షుడు గూడెం సుభాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బేతి జగదీశ్‌రెడ్డి, మొయినాబాద్ మండల కో ఆర్డినేటర్ ఎల్లని యాదయ్య గౌడ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్ల నియోజకవర్గం టిడిపి కో ఆర్డినేటర్‌గా కొమ్మిడి వెంకట్‌రెడ్డిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందించిన టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

## నివాళులర్పించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్, జులై 07 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ చిన్నమ్మ నర్సమ్మ అనారోగ్యంతో పరమపదించారు. వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలో మంగలి వెంకటేష్ అనారోగ్యంతో ఇటీవల పరమపదించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రూ. 5 వేల ఆర్థికసహాయం అందజేశారు. అనంతరం ఇటీవలే బైకు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బండారి నరసింహ యాదవ్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి రథోత్సవాన్ని విజయవంతం చేయాలి


కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డికి ఆహ్వానపత్రిక అందిస్తున్న ముదిరాజ్‌లు

**కొడంగల్,జూలై 7ప్రభాతవార్త**
ముదిరాజులు ఎంతో పవిత్రంగా కొలిచే పెద్దమ్మ తల్లి ఫలహర బండి (రథోత్సవాన్ని) విజయంతం చేయాలని ముదిరాజు సంఘం తాలూకా నాయకులు న్యాయవాది వెంకటయ్య,బోగ్గుల బాల్‌రాజ్,డి.నరేష్‌రాజ్‌లు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డికి అమ్మవారి రథోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడ ఈనెల 16న పెద్దమ్మ తల్లి ఫలహార బండి(రథోత్సవం) ఊరేగింపు ఉంటుందన్నారు. కొడంగల్ పట్టణంలోని తెలంగ్‌వాడీలోని ముదిరాజ్ భవన్ నుంచి అమ్మవారి రథోత్సవ ఊరేగింపు ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయంతం చేయాలని కోరారు. ఈ సందర్బంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఉన్నారు.

## నిజాయితీని చాటుకున్న యువకుడు

**- పోగొట్టుకున్న నగదు, పాస్‌బుక్ బాధితులకు అందజేత**


పోగొట్టుకున్న నగదు పాస్‌బుక్‌ను బాధితురాలికి అందజేస్తున్న సిఐ

**తాండూరు, జూలై 7, ప్రభాతవార్త :** తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని ఎస్‌విఆర్ హాస్పిటల్ దగ్గర పగిడ్యాల్ గ్రామానికి చెందిన పోకల పద్మమ్మ శుక్రవారం ఉదయం 12గంటల సమయంలో తన పాస్ బుక్‌తో పాటు రూ.20వేల నగదు ఉన్న కవర్‌ను పోగొట్టుకుంది. అయితే, తాండూరు మండలం జినగుర్తి గ్రామానికి చెందిన చిన్న బంటు ప్రవీణ్‌కు పాస్‌బుక్‌తో పాటు రూ. 20వేల నగదు ఉన్న కవర్ హాస్పిటల్ వద్ద దొరకడంతో వెంటనే తాండూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు. వెంటనే పట్టణ సిఐ రాజేందర్‌రెడ్డి పగిడ్యాల్‌కు చెందిన పోకల పద్మమ్మను పోలీస్టేషన్‌కు పిలిపించి పాస్‌బుక్‌ను నగదును అమెకు అందజేశారు. నిజాయితీగా వ్యవహారించిన ప్రవీణ్‌ను సిఐ రాజేందర్‌రెడ్డి అభినందించి ఘనంగా సన్మానించారు.

## ఫిజియోథెరపీ సేవలను విద్యార్థులు ఉపయోగించుకోవాలి


ఫిజియోథెరపీ చేస్తున్న ఉపాధ్యాయుడు

**బొంరాస్‌పేట్,జూలై7,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ క్లస్టర్ పరిధిలో ఫిజియోథెరపీ సేవలను శుక్రవారం ప్రారంభించడం జరిగిందని ప్రత్యేక ఉపాధ్యాయుడు తెలిపారు. క్లస్టర్ ఎచ్‌ఎం పాపిరెడ్డి అధ్వర్యంలో ఈ కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని తెలిపారు. చిన్న వయస్సులోనే శరీరక దృఢత్వం ఏర్పాడుతుందని దీనిని మండలంలోని ప్రతి ఒక్క విద్యార్థి ఈ సేవలను ఉపయోగించుకోవాలని,ప్రతి శుక్రవారం ఫిజియోథెరపీ సేవలు ఉంటాయని ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎచ్‌ఎం కాశీపతి,సిఆర్‌పి సోమ్లా,ప్రత్యేక ఉపాధ్యాయులు వేణుగోపాల్,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా క్రిష్ణా నాయక్


డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి నుండి నియామక పత్రం అందుకుంటున్న క్రిష్ణానాయక్

**కందుకూరు, జులై 7, ప్రభాతవార్త:**
మండల కాంగ్రేస్ అధ్యక్షులుగా సబావట్ క్రిష్ణానాయక్ ను నియమిస్తు జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అయన చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్బంగా క్రిష్ణా నాయక్ మాట్లాడుతు కాంగ్రేస్ పార్టీ అధిష్టానం తనపైన నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షులుగా తిరిగి నియమించడం సంతోషకరమన్నారు. పార్టీ నమ్మకాన్ని వమ్ముచేయకుండా కాంగ్రేస్ పార్టా బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారాన్ని పెద్దల అండతో నాయకులు కార్యకర్తల సహయ సహకారాలతో ముందుకు సాగుతు అందరి తో సమన్వయంతో కలిసి పనిచేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు, రాష్ట్రంలోని బిఅర్ఎస్ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలను ఎండగడుతు కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్‌లను ప్రజ లముందు ఉంచి వచ్చే ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ విజయ బావుటా ఎగురవేసే లా తమవంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. పార్టీ అధ్యక్షులు కావడానికి సహకరించిన నాయకులకు పార్టీ పెద్దలకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో చాతుర్మాస పూజలు

**-ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడంతోనే ప్రశాంతత**


భజన కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవా సమితి సభ్యులు

**కొడంగల్,జూలై 7ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణంలోని ఆధ్యాత్మిక,ధార్మిక సేవా సమితి అద్వర్యంలో గురువారం రాత్రి భక్తిశ్రద్ధలతో చాతుర్మాస పూజలు నిర్వహించారు. బాలాజీనగర్‌లోని నాయికోటి మల్లయ్య నివాసంలో పార్వతీపరమేశ్వరుల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు,భజన కార్యక్రమాలు నిర్వహించారు. అషాడ శుద్ధ ఏకాదశి వరకు ప్రతి గురువారం రాత్రి భగవద్గీతా పారాయణం,హనుమాన్ చాలీసా,దైవ ప్రార్థనలతో దేవదేవుణ్ణి వేడుకున్నారు. ఈ సందర్బంగా ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ హీరాలాల్ మాట్లాడుతు అధ్యాత్మికతను పెంపొందించుకోవడంతోనే మనసు ఉల్లాసంగా,ప్రశాంతత చేకూరుతుందన్నారు. ధర్మాన్ని పాటిస్తు దైవ చింతనను అలవర్చుకోవడంతో ఆరోగ్యంగా ఉండేందుకు అస్కారం ఉంటుందని అన్నారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.


ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాల సాధించిన చేవెళ్ల వివేకాంద కళాశాల విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు.(చేవెళ్ల - ప్రభాతవార్త)


కొడంగల్ నూతన సిఐగా రాములు శుక్రవారం బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను బొంరాస్‌పేట్ మండల ఎస్ఐ శంకర్ కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మేడ్చల్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**మేడ్చల్, జులై 7. ప్రభాతవార్త ః**

మేడ్చల్ మున్సిపల్ సదారణ సర్వసభ్య సమావేశం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల్లో జరిగే అభివృద్ధి పనులతో పాటు 38 అంశాలపై చర్చించారు. సమావేశంలో రూ.159.80 లక్షల నిధుల అభివృద్ధి పనులను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు. పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టువీడని విక్రమార్కుడు సర్పంచ్ పాండురంగారెడ్డి

**-కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా ముందుకు అడుగులు**



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తమ అధినేత వీర్లపల్లితో కలిసి వెళ్తున్న పాండు రంగారెడ్డి

**నందిగామ జులై7,ప్రభాతవార్త :**

ముక్కుసూటి మాటకారి, మలిదశ తెలంగాణ రాష్ట్రా సాధనలో అలుపెరగని పోరాటం చేసి యుద్ధబేరి మేకగూడ సర్పంచ్ పాండు రంగారెడ్డి అటు గ్రామాభివృద్ధికి కంకణం కట్టుకోవడమే కాకుండా ఇటు కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ,అభివృద్ధి పనులో పట్టువీడని విక్రమార్కుడిలా అదరకుండా, బెదరకుండా తనదైన శైలిలో అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు పోరాడిన పాండు రంగారెడ్డికి అధికార పార్టీ నేతలు గుర్తించకపోవడం చేతనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. తన జీవితం ప్రజాసేవకు అంకితమన్నారు. అభివృద్ధి పనులలో అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని న్యాయం కోసం ప్రజల పక్షాన పోరాడితే పోలీసుల చేత కేసుల బనాయిస్తూ బెదిరింపులకు పాల్పడటం ప్రజా స్వామ్య విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో కంచుకోటగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి పునర్జీవనం తెచ్చిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేశారు. పార్టీ పటిష్ట పరచడంలో, అభివృద్ధికి బాటలు వేయడంలో వార్డు సభ్యుడు ముడావత్ సూక్యానాయక్, గ్రామ యువకులు పూర్తి సహకారమందిస్తున్నారని ,మెమున్నామంటూ ధైర్యాన్నిస్తూన్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ఊరూర, వాడవాడలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను ఆకర్షిస్తూసైనికులా కదులుతున్నారు.

## బాధితుడికి ఆర్థిక సాయం



**చౌడపూర్ జులై7,ప్రభాతవార్త :**

మండల కేంద్రం పేద కుటుంబానికి చెందిన గోరేపాషాకు బైక్ ప్రమాదంలో కాలు విరిగింది. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, పరిగి ఇంచార్జీ కాసాని వీరేష్ అందుబాటులో లేకున్నా స్థానిక నాయకులచే తక్షణ వైద్య ఖర్చుల కోసం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం బాధితుడికి అందించారు. నిరుపేదలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాసయ్య ,కాసాని యువసేన సభ్యులు శేఖర్, క్రిష్ణ, దస్తగిరి, మందిపల్ సాయి, పవన్, హరీష్, నర్సిములు, రవి, నరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుంది

**-ఎంపిపి మందజ్యోతి ధీమా**



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని కలిసిన మందజ్యోతి

**కందుకూరు, జులై 7, ప్రభాతవార్త:**

తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన కేంద్ర మంత్రి రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం తిమ్మాపురం ముద్దుబిడ్డ గంగాపురం కిషన్‌రెడ్డి ని కందుకూరు ఎంపిపి మంద జ్యోతిపాండు కలిసి ప్రత్యేక అబినందనలు తెలిపారు. ఈ సందర్భం గా ఎంపిపి జ్యోతిపాండు మాట్లాడుతు డిల్లికి రాజైనా తమ మండలానికి తన ఎంపిటిసి నియోజకవర్గం తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతుబిడ్డ అని ఇది మాకు గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కిషన్‌రెడ్డి నాయ కత్వంలో బిజెపి వచ్చే ఎన్నికలలో అదికారంలోకి వస్తుందని జ్యోతిపాండు దీమా వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ బలోపేతానికి పనిచేయాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించినట్లు వారు తెలిపారు.

## విఘ్నేశ్వరుని కృపకు పాత్రులు కావాలి

**శంకర్‌పల్లి, జులై 07 ప్రభాతవార్త:**

శంకర్‌పల్లి మండలంలోని పొద్దుటూరు ప్రగతి రిసార్ట్స్‌లో జరుగుతున్న సోమయాగ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విఘ్నేశ్వరుని కృపకు పాత్రులు కావాలని ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జిబికె రావు తెలిపారు. 93 సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న ఈ యాగ ఉత్సవాల్లో అందరు పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ యాగ ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకు సుబ్రహ్మణ్యం ఆహ్వానం, తృతీయ చితి పదానం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రగతి సుధమ ఆధ్వర్యంలో ప్రకృతి మాత ఫౌండేషన్ ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీ వరకు ఈ యాగ ఉత్సవం కొనసాగుతుందన్నారు. యమ వరం దీక్షిత అనంత కృష్ణ వాజపేయ యాజి ఆధ్వర్యంలో ఈ సోమయాగ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రూప్ ఎండి అజయ్ చంద్ర, డైరక్టర్ రామకృష్ణ, ప్రొ. రామన్ నాయక్, గీతరెడ్డి (ఢిల్లీ), డాక్టర్ రవీందర్, ఎస్.వేణుగోపాల్, కె.రాఘవ రావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



పొద్దుటూరు ప్రగతి రిసార్ట్స్ ప్రకృతి మాత ఫౌండేషన్ ప్రాంగణంలో జరుగుతున్న సోమయాగ ఉత్సవాలు

# భయపెడుతున్నావా..భయ పడుతున్నావా..?

**-మీతో నేను లో..పోలీసుల మొహరింపు పై కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి మండిపాటు..**

**-33వ వార్డులో పోలీసు బందోబస్తు మధ్య కొనసాగిన మీతో నేను కార్యక్రమం**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి

**వికారాబాద్, జులై 07, ప్రభాతవార్త:**

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని 33వ వార్డులో మీతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఆ వార్డు కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కావడంతో కార్యక్రమాన్ని అడ్డుకుంటారనే ఉద్దేశంతో సుధాకర్‌రెడ్డిని పోలీలు గృహ నిర్బంధం చేశారు. అంతటితో ఆగకుండా ఇచ్చిన సమయానికంటే ముందుగానే 33వ వార్డులో భారీ పోలీసు బందోబస్తుతో మీతో నేను కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నిర్వహించారు. ఈ విషయంపై కాంగ్రెస్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. కాలనీలోని ఇంద్రారెడ్డి పార్కులో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, మీతో నేను కార్యక్రమం పోలీసు బంధోబస్తు మద్య ఎమ్మెల్యే ఆనంద్ నిర్వహించడం సరైందికాదన్నారు. ఎమ్మెల్యే ఆనంద్ భయపడుతున్నారా..భయ పెడుతున్నారా అంటూ ఎమ్మెల్యే పై మండిపడ్డారు. సీఎం కేసీఆర్ బాటలో స్థానిక ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నడుస్తున్నారని, కేసీఆర్ లెక్కలేని కుంభకోణాలు చేసి జైళుకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారని, అదే తీరుగా స్థానిక ఎమ్మెల్యే సైతం అక్రమాలకు పాల్పడుతున్నారని, రాబోయే రోజుల్లో జైలు పాలవడం ఖాయమని ఉద్ఘాటించారు. వికారాబాద్ పట్టణ అభివృద్ధిని అడ్డుకుని, ఇప్పుడు మీతో నేను పేరుతో ప్రజల్లోకి వస్తే ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. వికారాబాద్ పట్టణ అభివృద్ధి కుంటుపడటానికి కారణం ఎమ్మెల్యే పనితీరేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. 20వ వార్డు కౌన్సిలర్ మురళి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళిన గతుకుల రోడ్లే మెతుకు కుదర్శనమిస్తాయని, ఏం మొఖం పెట్టుకుని మీతో నేను కార్యక్రమానికి వెళ్తున్నారో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ చెప్పాలని అన్నారు. కొద్దిపాటి వర్షాలు కురిస్తే చాలు దోర్నాల్, నాగసముందర్ బ్రిడ్జీల వద్ద రోడ్డు దాటే పరిస్థితి లేదని, ఏళ్ళు గడుస్తున్న వంతెనలు సైతం పూర్తి చేయకుండా, ఎన్నికలు సమీపిస్తున్నాయని ఎమ్మెల్యే ఆనంద్ ప్రజలను పలుకరించేందుకు వెళ్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క నియోజకవర్గామైన తాండూరులో వందల కోట్లు ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారని, తోటి ఎమ్మెల్యేను చూసైనా ఎమ్మెల్యే ఆనంద్ అభివృద్ధి వైపు దృష్టి సారించాలంటూ హితవు పలికారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వి.సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాహెద్ మియా, బుచ్చయ్య, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి



ఆర్ఎల్‌నగర్ ఓయు కాలనీలో కనకదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి మల్లారెడ్డి

**కీసర, జులై7, ప్రభాతవార్తః**

దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి ఆర్ఎల్‌నగర్ ఓయు కాలనీలో కనకదుర్గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్, పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు సాయినాథ్‌గౌడ్, నాయకులు నాగేందర్, దయాకర్‌రావు, ఆంజనేయులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా తాండూరు అసెంబ్లీ ఇంచార్జ్‌గా సూరజ్‌సింగ్



రాష్ట్ర అధ్యక్షులు చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకుంటున్న సురజ్‌సింగ్.

**తాండూరు, జులై 7, ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ తాండూరు నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్‌గా సూరజ్‌సింగ్ ఠాకూర్‌ను నియమించారు. ఈ మేరకు తెదేపా రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో సూరజ్‌సింగ్ ఠాకూర్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సూరజ్‌సింగ్ మాట్లాడుతూ.. తాండూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి తెదేపా పార్టీ పూర్వవైభవానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామాలలలో, వార్డులలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుభాష్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

**తలకొండపల్లి జులై7,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన చెవిటి మల్లేష్ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. ఇతనికే భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. గురువారం ఉదయం పొలం పనుల కోసం వెళ్లిన మల్లేష్ (38) ట్రాక్టర్ ప్రమాదానికి గురై పొలం సమీపంలోని అక్కడికక్కడే మృతి చెందాడు. చిన్న వయసులో చెవిటి మల్లేష్ మృతి చెందాడం పట్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తపరిచారు. శుక్రవారం మల్లేష్ స్వగ్రామం పడకల్లో దహన సంస్కారాలు నిర్వహించారు. బిజెపి నాయకులు టి.ఆచారి, నాగర్‌కర్నూల్ జిల్లా వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌లు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో మల్లేష్ అతని అన్న రాములు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని దళిత బంధు కింద రెండు కుటుంబాలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అనంతరం మృతుని భార్య జయమ్మకు వ్యక్తిగతంగా నాగర్ కర్నూల్ జిల్లా వైస్ చైర్మన్ ఠాగూర్ బాలసింగ్ 10వేల రూపాయలు, బిఆర్ఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ 5వేల రూపాయలు, స్థానిక జడ్పిటిసి 3వేల రూపాయలు, రెడ్ క్రాస్ సంస్థ అంజిరెడ్డి రూ. 2వేలు, మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు రమేష్, స్థానిక సర్పంచ్‌లు రమేష్, గోదాదేవి, రఘుపతి, దళిత సంఘాల నాయకులు దరువుల శంకర్, పెరుమాళ్ల నరసింహ, చవిటీ విజయ్ కుమార్, నాయకులు మద్దూరు సత్యం ,శంకర్ నాయక్, పాఠశాల ప్రాధానోపాధ్యాయులు జంగయ్య, అంజయ్య, గోవింద శ్రీను, స్థానిక నాయకులు అనిత శ్రీను, తిరుపతి, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి : సిఐ రాములు



జిల్లా ఎస్పీకి పుష్పగుచ్చం అందిస్తున్న కొడంగల్ నూతన సీఐ సీఐ రాములు

**కొడంగల్, జులై 7ప్రభాతవార్త**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకారించాలని కొడంగల్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన ఎ.రాములు అన్నారు. ఇదివరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న పి.శంకర్ సాదారణ బదిలీల్లో భాగంగా ఐజీపీ కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. ఆయన స్దానంలో హైద్రాబాద్‌లోని ఐజీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎ.రాములు కొడంగల్ సీఐగా బదిలీపై వచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఎన్.కోటి రెడ్డిని మర్యాద పూర ్వకంగా కలిశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతు కొడంగల్ సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభదద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. కాగా కొడంగల్ సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన రాములును స్దానిక ఎస్సై రవిగౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఘనంగా గ్రామదేవత పోచమ్మ బోనాలు

**బొంరాస్‌పేట్, జులై7, ప్రభాతవార్త ః**



బోనాలతో బయలుదేరిన మహిళలు.

గ్రామదేవత పోచమ్మ బోనాలను బొంరాస్‌పేట్ మండలం నాగిరెడ్డి పల్లిలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ హన్మంతు తెలిపారు. మహిళలు ఇంటిలో అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యం తయారుచేసి నెత్తిన బోనాలతో గ్రామం నుండి అమ్మవారి దేవాలయంకు బయలు దేరి నైవేద్యంను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది

**-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, జులై07, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సుస్థిర పాలనతో వచ్చే ఎన్నికలలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి హ్యాట్రిక్ కొడుతుందని ఆపార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలనలో అందిస్తూ రాష్ట్రాన్ని స్వల్ప కాలంలోనే దేశానికీ ఆదర్శంగా తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. శుక్రవారం ఎమ్మెల్సీ నారాయణరెడ్డి నగరంలోని తన నివాసంలో మండలానికి చెందిన పలువురులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి మండలాలకు చెందిన పలువురులు అనారోగ్య బారినపడి ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొంది కోలుకోవడంతో వారు ఆర్థిక సహాయం ఆర్జీస్తూ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు వారికి ప్రభుత్వం సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండ ఈ. రమేశ్‌కు రూ. 56వేలు, ఎక్వాయిపల్లికి చెందిన జయమ్మకు రూ. 16వేలు, ఆమనగల్లు పట్టణానికి చెందిన సనా సిమ్రన్‌కు రూ. 14వేలు, శిరీషకు రూ. 19వేల విలువగల సిఎం రిలీప్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈసంధర్భంగా ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన పట్ల ప్రజలలో సన్నగిల్లని విశ్వాసం ఉందన్నారు. 9ఏళ్ళ కాలంలో ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించారన్నారు. విపక్షాలు ఎన్ని కుట్రలు పన్నిన ప్రజలు విశ్వసించే స్థితిలో లేరని నారాయణరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయ్‌రాథోడ్, సురేందర్‌రెడ్డి, యాదయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి



కుర్వగూడలో పర్యటించి సమస్యలను తెలుసుకుంటున్న జడ్పీటీసీ

**షాబాద్, జులై 7, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. పల్లె పల్లెకు పట్నం అవినాష్‌రెడ్డి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని అంతారం, కుర్వగూడ, బోడంపహాడ్, అప్పారెడ్డిగూడ గ్రామాల్లో పర్యటించి ప్రజాసమస్యలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో ప్రతి ఇంటిలో పసిబిడ్డ నుండి పండు ముసలిదాకా సర్కారు సంక్షేమ ఫలాలు పొందినవారే ఉంటారన్నారు. సబ్బండవర్గాలకు సీఎం కేసీఆర్ సర్కారు అండగా ఉంటుందన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులు, ఇంకా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, సర్పంచులు బుయ్యని సంధ్యారాణి మల్లిఖార్జున్‌గౌడ్, పూజితశ్రీనివాస్‌గౌడ్, కృష్ణారెడ్డి, దర్శన్, మహేందర్‌రెడ్డి, మల్లేష్, ఎంపీటీసీలు వనిత, సరళరాంచెంద్రారెడ్డి, నాయకులు మల్లిఖార్జున్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, యాదిరెడ్డి, జగ్గారెడ్డి తదితరులు ఉన్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎంఆర్‌పిఎస్

**-ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు స్వామిదాసు**



మారెపల్లిలో యంఆర్‌పిఎస్ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

**పెద్దేముల్, జులై 7, ప్రభాతవార్త:**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు వారికి అండగా యంఆర్‌పిఎస్ ఎంతో కృషిచేసిందని యంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు స్వామిదాసు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని మారెపల్లి, జనగాం గ్రామాలలో యంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామిదాసు మాట్లాడుతూ యంఆర్‌పిఎస్ 29 సంవత్సరములోకి అడుగిడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించినట్లు తెలిపారు. యంఆర్‌పిఎస్ సాధించిన విజయాలు, పోరాడిన పోరాటాలను గుర్తుచేస్తు ఆరోగ్యశ్రీ, వృద్దాప్య, వికలాంగుల పింఛన్ల లాంటి విజయాలను సాధించామని అన్నారు. యంఆర్‌పిఎస్ మాదిగలకే కాకుండా బహుజనులందరికి తోడ్పాటు, సహకారాన్ని అందించడంలో సందేహించవద్దని గుర్తుచేశారు. యంఆర్‌పిఎస్ బలోపేతానికి కృషిచేస్తు, అందులో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.రాజు, టి.దేవప్ప, దస్థప్ప, వెంకటేష్, అశోక్, రాజా, రత్నం, బాల్‌రాజ్ సంపత్, మారెపల్లి గ్రామ కమిటి అధ్యక్షుడు జగదీష్, హరిసూధన్, ఎల్లప్ప, రాజు, బాలు, సుదర్శన్, సంగప్ప, ప్రేమ్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ స్ఫూర్తిగా ముందుకు నడవాలి

**-చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి**



చేవెళ్లలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి

**చేవెళ్ల, జులై 7, ప్రభాతవార్త**

యువత చత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడువాలని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని గుండంపక్కన చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజను చేశారు. అనంతరం చేవెళ్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి విగ్రహం ఏర్పాటుకు తనవంతు సహయంగా రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ హిందు సామ్రాట్ చత్రపతి శివాజీ మహరాజ్ అందరివాడని, ప్రతి ఒక్కరు అయనను అదర్శంగా తీసుకోవాలన్నారు. సైనిక కుటుంబంలో పుట్టి మహ చక్రవర్తిగా కీర్తి ప్రతిష్టలు సాధించారని, ఓటమి ఎరుగని మహవీరుడు చత్రపతి శివాజీ అన్నారు. యువత అయనను అదర్శంగా తీసుకుని దేశ భక్తిని అలవర్చుకోవాలన్నారు. చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాల్‌రాజ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, సీనియర్ నాయకుడు మర్పల్లి క్రిష్ణారెడ్డి, దేవర క్రిష్ణారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సున్నపు వసంతం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, చేగూరి బొజిరెడ్డి, చిలుకూరి శ్రీను, ధనుష్‌రెడ్డి, మానిక్యరెడ్డి, మంగళి యాదగిరి, కనకమామిడి తిరుపతి రెడ్డి, కసిరే వెంకటేష్, కేశపల్లి వెంకట్‌రాంరెడ్డి, ఇక్కరెడ్డిగూడ వెంకట్‌రెడ్డి, కటికే రమేష్, ప్రవీణ్, సందీప్‌గౌడ్, సాయి, వంశీగౌడ్, అనంద్‌రెడ్డి, అనంద్‌గౌడ్, సాయికిరణ్, మధుకర్‌రెడ్డి, జైసింహరెడ్డి, విష్ణు, బాబు, దండు సత్యనారాయణ, గుండాల రాములు, కుమార్, కుంచం శ్రీను, టెకులపల్లి శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం...జెండా ఆవిష్కరణ



పోతాయిపల్లిలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను ఆవిష్కరణ కార్యక్రమం జరిగిన దృశ్యం, పాల్గొన్న ..ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, పలువురు నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, జులై 7, ప్రభాతవార్త**

ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోతాయిపల్లి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని పోతాయిపల్లి గ్రామంలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఆర్‌పిఎస్ నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై. అశోక్ మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధనకు, ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధన దిశగ ఎంఆర్‌పిఎస్ గత 29ఏళ్లుగా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మాదిగల హక్కుల కోసం దండోరా (ఎంఆర్‌పిఎస్)ను ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. 29ఏళ్లు పూర్తిని పురస్కరించుకుని ఎంఆర్‌పిఎస్ దండోరా పండుగ వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవ వేడకలను జరుపుకుంటుందన్నారు. మంద కృష్ణమాదిగ పుట్టిన రోజునే ఎంఆర్‌పిఎస్‌ను స్థాపించటం ఈ రోజు ఆయన పుట్టిన రోజును కూడ జరుపుకోవటం సంతోషంగ ఉందన్నారు. దండోరా ఉద్యమ ప్రస్థానం మాదిగల హక్కులతో పాటు సమాజానికి సాధించిన పెట్టిన ఫలితాలు కూడ ఉన్నట్లు ఆయన వివరించారు. మందకృష్ణమాదిగ కృషితోనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఫించన్లు పెంపు వికలాంగుల కోసం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏర్పాటు చేసి వికలాంగులకు అండగ నిలబడినట్లు, నేడు 4వేల రూపాయల వరకు వికలాంగుల ఫింఛను చేరటం ఎంఆర్‌పిఎస్ పోరాట కృషి ఫలితమేనన్నారు. వృద్దులకు, వితంతులకు కూడ ఫింఛను పెంచాలని కోరటం జరిగిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పైన స్పష్టమైన వైఖరి తెలియజేయాల ని, పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీల్లో ఉండే 59కులాలకు న్యాయం చేయాలని ఎన్‌వై.అశోక్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టె వరకు ఎంఆర్‌పిఎస్ పోరాటం కొనసాగుతుందని ఎన్.వై.అశోక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బంగరిగల్ల శంకర్, ఎ.చంద్రశేఖర్, కె.రమేశ్, బిఎన్ రాంమోహన్, కె.శ్రీనివాస్‌రావు, కె.నర్సింహ్మ, ఇ.మహేందర్, బి.శ్రీనివాస్, ఎన్.కృష్ణ, స్వామి, మేడి స్వామి, ప్రేమ్, ఎన్.వెంకటేశ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పేద విద్యార్థులకు మేలు

-ఏఎంసి డైరెక్టర్ సురమళ్ల సుభాష్



విలేకరులతో మాట్లాడుతున్న సురమళ్ళ సుభాష్

**ఆమనగల్లు, జూలై07, ప్రభాతవార్త:**

ఆమనగల్లు మండలానికీ నూతనంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకావడం హర్షించదగినదని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత సురమళ్ళ సుభాష్ అన్నారు. ఆమనగల్లు పూర్వసమితికి కళాశాల మంజూరు చేయ డం పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థుల ఉన్నత చదువులకు ఆసరాగా నిలుస్తుందన్నారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం సుభాష్ విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల ముందు బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలు దశల వారీగా నెరవేరుస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆమనగల్లు పూర్వ వైభవానికీ అహర్నిశలు కృషి చేస్తున్నార న్నారు. ఇచ్చిన హామీలు నెరవర్చడంలో ఎమ్మెల్యే ఎప్ప టికి ముందుంటా రని కొనియాడారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా ల ఏర్పాటుతో అనేక మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నిండనున్నాయన్నారు. కార్యక్ర మంలో జంతుక కిరణ్, సుమన్ నాయక్, వడ్డెమోనీ శివకుమార్, లండం శివకుమార్, కళ్యాణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్కూల్ స్నాతకోత్సవ వేడుకలు



పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో స్నాతకోత్సవ వేడుకలలో మాట్లాడుతున్న డిసిపి జానకి ధరావత్

**కీసర, జులై7, ప్రభాతవార్త:**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్‌గూడలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో విద్యా సంవత్సరానికి సంబందించిన స్నాతకోత్సవ కార్యక్రమం శుక్రవారం ఆత్యంత వైభవంగా జరిగిం ది. రాచకొండ ఐపిఎస్ డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ జానకి ధరావత్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ధృడసం కల్పం, ఆత్మవిశ్వాసం, సమిష్టి కృషి, పట్టుదల, సుస్థిరత్వం వంటి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి విద్యార్థి మొక్కలను నాటాలన్నారు. డైరెక్టర్ సుశీల్ విద్యార్థుల ను ఉద్దేశించి నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందిస్తూ భవిష్యత్తులో ఆదర్శనీయంగా ఆదర్శ నాయకులుగా నిలవాలని ఆకాంక్షించారు. జ్యోతి ప్రజ్వలనతో స్వాగత నృత్యం, గానంతో కార్యక్రమం ముందుకు సాగింది. పల్లవి పాఠశాల కౌన్సి ల్‌తో పాటు 6 నుండి 10వ తరగతి విద్యార్థులు మార్చ్ ఫాస్ట్‌తో అలరించారు. ముఖ్య అతిథులు కౌన్సిల్ సభ్యులు హౌస్ కెప్టెన్‌లకులకు బ్యాడ్జ్‌లను అలంకరింపజేశారు. పాఠశాల విధి నిర్వహ ణలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేస్తామని కౌన్సిల్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. దేశభక్తి గీతాలు, నృత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చిన్నారులచే చురుగ్గా ప్రదర్శింపబడ్డాయి. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## కరీంగూడలో ముగిసిన వెల్త్ ఫ్రమ్ వేస్ట్‌లో శిక్షణ



కరీంగూడలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందజేస్తున్న సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి

**కీసర, జులై7, ప్రభాతవార్త:**

మండలంలోని కరీంగూడ గ్రామంలో నాబార్డ్ సహకారంతో అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ఆద్వర్యం లో 15 రోజుల పాటు జరిగిన వెల్త్ ఫ్రమ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు పంపిణీ చేయడం జరిగింది. లబ్దిదా రులకు 750 రూపాయలు స్టైఫెన్‌గా ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిథిగా లీడ్ బ్యాంక్ మేనేజర్ కెనరా బ్యాంకు శ్రీనివాసులు, నాబార్డ్ డిడిఎం సురభిలు మాట్లాడుతూ ఇది మంచి తరుణం జనరేషన్ ఆక్టివిటి అని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు ప్రభుత్వం కలగజేస్తున్న పలు రకాల స్కీమ్‌లు, లోన్‌ల గురించి తెలిపారు. బిజినెస్ తీరుగా ముందుకు తీసుకుని వెళ్లడానికి మార్కెటింగ్ సపోర్ట్ కూడా అందజేస్తున్న అభయా అసోసియేషన్ టీంని వారు అభినందించారు. లబ్దిదారులు క్లస్టర్ కింద ఫామ్ అయి విద్యను ముందుకు తీసుకుని వెళ్తామని సంతో షం వ్యక్తం చేశారు. సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి తమ వంతు సహయం వారికి తప్పకుండా అందజేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో అభయ ప్రెసిడెంట్ ధీరం ఉష, ఎల్ఎండి శ్రీనివాసులు, అభయ టీం కోఆర్డినేటర్ సుచిత్రరెడ్డి, ట్రైనర్ అలివేణి, షకిలా పాల్గొన్నారు.

## తెలంగాణ బచావో ప్రజా యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ



ప్రజా యాత్ర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**యాచారం, జూలై 7 ప్రభాతవార్త**

ఈ నెల 9న మండలంలో తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో చేపట్టే తెలంగాణ బచావో ప్రజా యాత్రను విజయవంతం చేయాలని టిజెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేం ద్రంలో జరిగిన కార్యక్రమం లో ప్రజా యాత్ర పోస్టర్లను ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మాసిటీ వలన ప్రభావితమయ్యే చెరువులను పరిశీలించడానికి ప్రొఫెసర్ కోదండరాంతో పాటు పలువురు సామాజికవేత్తలు, పర్యావరణవేత్తలు మండలానికి విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దార సత్యం, జిల్లా ఉపాధ్యక్షుడు సామ నిరంజన్, నారిమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థినికి అభినందన

**కొడంగల్, జూలై 7 ప్రభాతవార్త**

కొడంగల్ మండల పరిధిలోని పాతకొడంగల్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని శ్రీకావ్యన్య గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు క్రాంతకుమార్ తెలిపారు. ఇటీవలే జరిగిన గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన శ్రీకావ య్న్య బషీరాబాద్‌లోని గురుకుల పాఠశాలలో 5వ తరగతికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఇందుకు గాను శుక్రవారం శ్రీకావ్యాన్యను హెచ్ క్రాంతి కుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య, పాఠశాల ఎస్ఎంసీ చెర్మేన్ పిట్ల అంజనే యులు తదితరులు అభినందించారు.

## ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**శామీర్‌పేట, జూలై 7, ప్రభాతవార్త**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎఐసిసి అగ్రనాయకులు రాహుల్‌గాంధీపై ఎంపిగా రద్దుకు వేటు వేయటం, తప్పుడు కేసులు పెట్టించి కోర్టులలోనూ అడ్డుకుంటుందని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు, కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిరంకుశపాలన విధానాలకు పాల్పడుతుందని దీనికి నిరసనగా ప్రధాని దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తూంకుంట రాజీవ్‌రహదారిన కాంగ్రెస్ నాయకులు కొద్దిసేపు రాస్తారోకో చేసి నిరసనలు తెలిపి ప్రధాని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మేడ్చల్ నియోజకర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్. హరివర్ధన్‌రెడ్డి సూచనల మేరకు తూంకుంటలో ప్రధాని దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగ తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి. జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని, ప్రజావ్యతిరేక పాలన సాగుతుందని, ప్రజాస్వామ్యం కనుమరుగవుతుందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎఐసిసి అగ్ర నాయకులు రాహుల్‌గాంధీపై దురుద్దేశంతోనే ఎంపిగా సభ్యత్వంను రద్దు చేయాలనే పథకం పన్ని కుట్రలు చేసిందని ఆయన ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలోనూ, తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమని బి.జైపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డితో పాటు శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ తుంకి బిక్షపతి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వై.బిక్షపతి, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వి.మురళిగౌడ్, పార్టీ కిసాన్‌సెల్ అధ్యక్షులు ధర్మారెడ్డి, పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు హరిగోపాల్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్‌యాదవ్, మండల ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి రాజు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గయ్య, బాల్‌రాజు, నర్సింగ్‌యాదవ్, సుధాకర్‌యాదవ్, మహేశ్, యూత్ ప్రధాన కార్యదర్శి రమేశ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కార్తిక్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ వార్డుల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు మహేశ్, బల్వంత్‌రెడ్డి, రాజుయాదవ్, శ్రీకాంత్, కొండల్‌రెడ్డి, మణిదీప్‌రెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



తూంకుంటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి ప్రధాని దిష్టబొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేసిన దృశ్యం, పాల్గొన్న తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు

## మాడ్గుల మండలంలోనే కొనసాగించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**మాడ్గుల, జూలై07, ప్రభాతవార్త:-**

ఆర్కపల్లి గ్రామ పంచాయితిని నూతన మండలం ఇర్విన్‌లో కాకుండా మాడ్గుల మండలంలోనే కొనసాగించాలని సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఎంపిటీసీ సభ్యులు కల్లు జ్యోతిరాజశేకర్‌రెడ్డిలు జిల్లా కలెక్టర్ హరిష్‌కు. కల్వకుర్తి శాసన సభ్యులు గుర్కా జైపాల్‌యాదవ్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. గ్రామం నుండి ప్రజలకు అన్ని విదాలుగా స్యాలభ్యం ఉన్న మాడ్గుల మండలంలోనే కొనసాగించాలని కొరారు. ఆర్కపల్లి గ్రామాని ఇర్విన్ చేర్చడంతో కనిసం బస్సు సౌకర్యం కుడాలేదన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, ఏర్పుల తిర్పతయ్య, బిజెపి నాయకులు దండు శ్రీనివాస్‌గౌడ్, కనగంటి కొండల్‌రెడ్డి, లక్ష్మరెడ్డి, రాంకిషన్‌జీ, చంద్రశేకర్ పల్గుతాండ సర్పంచ్ వాసురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తనకు రాజకీయంగా సహకరిస్తున్న వారికి అభినంధనలు : మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి





**నందిగామ జులై 7 (ప్రభాతవార్త)**

షాద్‌నగర్ మాజీ శాసన సభ్యుడు బిఆర్ఎస్ నాయకుడు చెవులపల్లి ప్రతాప్‌రెడ్డి 63వ జన్మదిన వేడుకలను ఈ సారి ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు షాద్‌నగర్‌లో ప్రవేట్ పంక్షన్ హల్ నిర్వహించారు. ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలకు పార్టీ నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. రెండు పర్యాయాలు శాసన సభ్యునిగా కొనసాగిన ప్రతాప్‌రెడ్డికి షాద్‌నగర్ నియోజకర్గంలో మంచి పట్టు ఉన్నప్పటికి రాజకీయ సమీకరణలో భాగంగా ఆయన గతంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన విషయం తెల్సిందే. ఆయన గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో కొన సాగుతూ తన క్యాడర్‌ను కాపాడుకుంటు వారికి ప్రభుత్వ పరంగా సకాలంలో వారికి అందుబాటులో ఉంటు తగిన సహాయ సహకారాలు అందిస్తు వస్తున్నారు. శుక్రవారం జరిగిన ఆయన జన్మదిన వేడుకలకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. నందిగామ, కొందుర్గ, చౌదరిగూడ, కేశంపేట, కొత్తూర్ మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి పార్టీ నాయకులు ప్రజాప్రతినిదులు, మాజీ సర్పంచ్‌లు మాజీ డైరక్టర్లు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ జడ్పీటీసి సభ్యుడు పీ వెంకట్రామ్‌రెడ్డి, కొత్తూర్ మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, రెడ్డి సేవా సమితి నాయకులు గుర్రం రవీందర్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, సీపీఐ నాయకుడు శ్రీనునాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు పెటనొల్ల నర్సింహ్మా మాదిగా మాజీ జడ్పీటీసి నర్సింగ్‌రావుతోపాటు పలు గ్రామాల నుంచి పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని సన్మానించారు. తనకు రాజకీయంగా సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికి ప్రతాప్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.




## ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం

**మహేశ్వరం జులై 7(ప్రభాతవార్త)**




ఎమ్మార్పీఎస్ 29 అవిర్భవ దినోత్సవము సంధర్భంగా రంగారెడ్డి జిల్లాల్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం మండలంలోని కల్వకోల్, మన్‌సాన్‌పల్లి దుబ్బచర్ల, నాగిరెడ్డిపల్లి. సుబాన్ పూర్ తోపాటు పలుగ్రామాల్లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంఎస్‌పి ఇంచార్జి రావు గల్ల బాబుమాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా ఎబిసిడి వర్గీకరణ 2000 సంవత్సరంలో సాధించ డం జరిగిందని, దీంతో నాలుగు సంవత్సరాల కాలంలో 24 వేల 600 వందల ఉద్యోగాలు మాదిగలకు, మాదిగ ఉపకులాలకు ఉద్యోగాలు రావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దీంతో పాటు సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు మంద క్రిష్ణ మాదిగా చేసిన పోరాటం వల్లనే ఈ ఉదో ్యగాలతోపాటు, వికలాంగుల వంటి వారికి ఫించన్లు రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదే విదంగా అమ్మనానా లేని అనాద పిల్లలకు ప్రభుత్వం అందిస్తానన్న గురుకుల హస్టల్ స్మార్టు కార్డులు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తా నని కేసీఆర్ స్వయంగా చెప్పిన ఇంతవరకు అమలు జర గడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఎస్‌పి నాయకుడు బక్కని రవిమాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకర్గ ఇంచార్జీ ఎర్ర నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎర్ర క్రిష్ణమాది గ, నడుకుడ అర్జున్‌మాదిగ, కొండని లక్ష్మణ్‌మాదిగ, రాములు మాదిగా, పెంజర్ల గోవర్ధన్ మాదిగా, అశోక్‌మా దిగ, యాదయ్యామాదిగా, శంకరయ్య మాదిగ, కుమార్‌మా దిగ, విక్రమ్‌మాదిగ, శ్రీదర్‌మాదిగ, రమేశ్‌మాదిగ, ఏర్పుల శంకరయ్యమాదిగ, పాల్గోన్నారు

